2వ డివిజన్‌లో వైద్య శిబిరం విజయవంతం

వైద్య శిబిరాన్ని ప్రారంభిస్తున్న కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు

రఘునాథపాలెం, ఫిబ్రవరి 6: ఖమ్మం నగరానికి చెందిన సాయిరాం హాస్పిటల్స్ ఆధ్వర్యంలో ఖమ్మం 2వ డివిజన్ పాండురంగాపురంలోని శ్రీసీతారామాలయం ప్రాంగణంలో గురువారం ఏర్పాటుచేసిన ఉచిత వైద్య శిబిరం విజయవంతమైంది. కార్పొరేటర్ మలీదు వెంకటేశ్వర్లు ముఖ్య అతిథిగా హాజరై ఈ శిబిరాన్ని ప్రారంభించారు. ఆసుపత్రి వైద్యులు డాక్టర్ విజేశ్ వర్మ, డాక్టర్ లిఖిత్‌రామ్, డాక్టర్ త్రిశూల్‌రెడ్డి పాల్గొని సుమారు 200 మందికి వైద్య పరీక్షలు చేశారు. అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు. ఆలయ ప్రాంగణంలో శిబిరాన్ని నిర్వహించిన ఆసుపత్రి యాజమాన్యానికి ఆలయ చైర్మన్ శీలం శ్రీను కృతజ్ఞతలు తెలియజేశారు. మార్కెటింగ్ మేనేజర్లు కృష్ణప్రసాద్, వల్లభనేని విజయ్, అనిల్, సిబ్బంది వినోద్, ఆసీఫ్ అలీ, హుస్సేన్‌బీ, భవానీ, ప్రవళిక, జాహ్నవి, స్థానిక పెద్దలు జీ.గోపి, మల్లేశం, ఉపేందర్, బత్తిని ఉపేందర్, రాంబాబు, రమేశ్, రాజేశ్ తదితరులు పాల్గొన్నారు.

వరి పంటను పరిశీలించిన శాస్త్రవేత్తలు

వరి పంటను పరిశీలిస్తున్న శాస్త్రవేత్తల బృందం

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 6: మండలంలోని రేచర్ల గ్రామంలో యాసంగి వరి సాగును కృషి విజ్ఞాన కేంద్ర శాస్త్రవేత్తల బృందం గురువారం పరిశీలించింది. సాగులో ఉన్న ఆర్ ఎన్ఆర్-15048 వరి వెరైటీ నిర్ధిష్ట సమయం కన్న ముందుగానే ఈనిక దశలో కంకులు వస్తున్నాయని రైతులు గొర్ల అంజిరెడ్డి, పులగం అంజిరెడ్డి, బీమిరెడ్డి సరసారెడ్డి శాస్త్రవేత్తలకు ఫిర్యాదు చేశారు. స్పందించిన శాస్త్రవేత్తలు వరి పంటను సందర్శించి రైతుల నుండి సస్యరక్షణకు తీసుకున్న చర్యలు, దుబ్బ దశలో కంకులు ఈనిన శాతం, ఎరువుల వినియోగం వివరాలను సేకరించారు. త్వరలోనే నివేదికను అందజేస్తామని తెలిపారు. శాస్త్రవేత్తల బృందంలో కృషి విజ్ఞాన కేంద్ర ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ కే.రవికుమార్, డాక్టర్ వీ.చైతన్య, సత్తుపల్లి ఏడీఏ వీ.శ్రీనివాసరెడ్డి, ఏవో వై.శ్రీనివాసరావు, విత్తన ధృవీకరణ అధికారి టీ.వేణు మాధవ్, ఏఈవో టీ.నరేశ్, విత్తన కంపెనీ ప్రతినిధులు ఉన్నారు.

పులిగుండాలను సందర్శించిన మడుపల్లి పాఠశాల విద్యార్థులు

పులిగుండాల సందర్శనకు వెళ్లిన విద్యార్థులు

మధిర, ఫిబ్రవరి 5: ప్రధానమంత్రి స్కూల్ ఫర్ రైసింగ్ ఇండియా ఫీల్డ్ విజిట్‌లో భాగంగా మధిర మున్సిపాలిటీ పరిధిలోని జడ్పీహెచ్ఎస్ మడుపల్లి విద్యార్థులు 195 మంది మూడు ఆర్టీసీ బస్సుల్లో గురువారం పెనుబల్లి మండలంలోని కనకాల రేంజ్‌లో గల పులిగుండాలను సందర్శించారు. పులిగుండాలలో ప్రకృతి సౌందర్యాన్ని, రిజర్వేషన్, అటవీ, వృక్ష జంతుజలాన్ని విద్యార్థులు ఆసక్తిగా సందర్శించారు. ప్రకృతిలో అడవుల ప్రాముఖ్యతను, జీవజలాల మనుగడన, జీవవైవిధ్యాన్ని, జలవనరులను సంరక్షించుకోవడం గురించి ఈ సందర్భంగా డీఆర్‌వో సురేశ్‌కుమార్, తులసి వివరించారు. కార్యక్రమంలో డీఈవో సోమశేఖరశర్మ, ఏఎంవో రవికుమార్, సీఎంవో రాజశేఖర్, జిల్లా కోఆర్డినేటర్ రామకృష్ణ, హెచ్ఎం తోట నర్సింహారావు, ఎంఈవో వై.ప్రభాకర్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

భద్రతా సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలి

ఈవీఎం గోడౌన్ తనిఖీలో ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

గోడౌన్‌ను తనిఖీ చేస్తున్న కలెక్టర్, కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందిస్తున్న ఇంటెలిజెన్స్ అధికారి రామోజీ రమేశ్

మామిళ్లగూడెం, ఫిబ్రవరి 6: ఎలక్ట్రానిక్ ఓటింగ్ మెషీన్ల (ఈవీఎం) గోడౌన్ల వద్ద విధులు నిర్వహిస్తున్న భద్రతా సిబ్బంది నిత్యం అప్రమత్తంగా ఉండాలని ఖమ్మం కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ సూచించారు. నెలవారీ తనిఖీల్లో భాగంగా ఖమ్మం కలెక్టరేట్‌లోని ఈవీఎం గోడౌన్‌ను గురువారం ఆయన తనిఖీ చేశారు. ఈ సందర్భంగా గ్రౌండ్ ఫ్లోర్‌లో బ్యాలెట్, కంట్రోల్ యూనిట్లు భద్రపరిచిన గదిని, మొదటి అంతస్తులో భద్రపరిచిన వీవీ ప్యాట్ల గది సీల్‌ను, గోడౌన్ వద్ద ఉన్న బందోబస్తును పరిశీలించారు. ఈ సందర్భంగా భద్రతా సిబ్బందికి పలు సూచనలు చేశారు. అనంతరం తనిఖీ రిజిస్టరల్‌లో సంతకం చేశారు. ఎన్నికల విభాగం పర్యవేక్షకులు స్వామి, కలెక్టరేట్ ఎన్నికల డీటీ అన్సారీ, అధికారులు పాల్గొన్నారు.

భవననిర్మాణ సామగ్రితో ప్రజలకు ఇబ్బంది కలిగించొద్దు

భవన నిర్మాణ సామగ్రిని రహదారులపై ఉంచి ప్రజలకు ఇబ్బందులు కలిగిస్తే చర్యలు తప్పవని కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఓ ప్రకటనలో సూచించారు. ఖమ్మం నగరలోని వైరా రోడ్డులో భవన నిర్మాణాలు జరిగే చోట రోడ్లపై ఇసుక సహా ఇతర నిర్మాణ వస్తువులు వేసి ఉంచడాన్ని కలెక్టర్ గమనించారు. ఈ సందర్భంగా అలా రోడ్డుపై నిర్మాణ వస్తువులను ఉంచిన ఇళ్ల యజమానులకు హెచ్చరిక చేశారు. భవన నిర్మాణ వస్తువులు, నిర్మాణ వ్యర్థాలు రోడ్లపై వేయడం వల్ల ప్రజలకు అసౌకర్యం కలుగుతుందని, ప్రమాదాలు జరిగే అవకాశం ఉంటుందని అన్నారు. వీటిపై మున్సిపల్ అధికారులు స్పందించి సదరు బాధ్యులకు జరిమానా విధించడంతో పాటు చర్యలు కూడా తీసుకోవాలని సూచించారు.

కలెక్టర్‌ను కలిసిన ప్రాంతీయ ఇంటెలీజెన్స్ అధికారి

ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రాంతీయ ఇంటెలీజెన్స్ అధికారిగా నియమితులైన రామోజీ రమేశ్ గురువారం కలెక్టర్ ముజమ్మిల్‌ఖాన్‌ను కలెక్టరేట్‌లో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా కలెక్టర్‌కు పుష్పగుచ్ఛం అందించారు. ఇంటెలిజెన్స్ డీఎస్పీ వెంకన్నబాబు, ఇన్స్పెక్టర్లు సీహెచ్ శ్రీనివాసరావు, ప్రసాదరావు, ఏఎస్ఐ శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఎస్‌జీఎఫ్‌లో సత్తా చాటిన 'న్యూఇరా' విద్యార్థి

వివాన్ శ్రేయస్‌ను అభినందిస్తున్న భూమేశ్వరరావు

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 6: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ (ఎస్‌జీఎఫ్)లో స్కేటింగ్ విభాగంలో తమ పాఠశాల విద్యార్థి వివాన్ శ్రేయస్ సత్తా చాటినట్లు ఖమ్మం న్యూఇరా స్కూల్ డైరెక్టర్ డాక్టర్ పోతినేని భూమేశ్వరరావు గురువారం తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. స్కేటింగ్‌లో తమ విద్యార్థి సత్తా చాటడమే కాకుండా మొదటి స్థానంలో నిలిచి రెండు గోల్డ్ మెడల్స్ సాధించినట్లు వివరించారు. ఈ మేరకు సదరు విద్యార్థిని పాఠశాల చైర్మన్ ఐవీ రమణరావు, ఉపాధ్యాయులు అభినందించారు.

పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శిగా వెంకటేశ్

ఖమ్మం అర్బన్, ఫిబ్రవరి 6: పీడీఎస్‌యూ రాష్ట్ర కార్యదర్శిగా వంగూరి వెంకటేశ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా భద్రాచలంలో గురువారం జరిగిన రాష్ట్ర జనరల్ కౌన్సిల్‌లో సంఘ సభ్యులు ఆయనను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశ్ మాట్లాడుతూ.. విద్యారంగ సమస్యల పరిష్కారం కోసం అహర్నిశలు పోరాడుతానని అన్నారు.

11న దివ్యాంగుల ఎంపిక

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 6: దివ్యాంగులకు యంత్ర పరికరాలు మంజూరు కోసం ఈనెల 11వ తేదీన సత్తుపల్లి నియోజకవర్గ స్థాయి ఎంపిక కోసం స్థానిక బాలికల ఉన్నత పాఠశాలలో శిబిరం ఏర్పాటు చేయనున్నట్లు జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఎంపికైన దివ్యాంగులకు వైకల్యం, అర్హతల ఆధారంగా పరికరాలు అందజేస్తామని పేర్కొన్నారు. అవసరమైన ధృవీకరణ పత్రాలు తీసుకుని రావాలన్నారు.

మిర్చికి మద్దతు ధర కోసం ఉద్యమం

వైరాటౌన్: మాట్లాడుతున్న బొంతు రాంబాబు, తిరుమలాయపాలెం: మిర్చిని పరిశీలిస్తున్న నాయకులు

వైరాటౌన్, ఫిబ్రవరి 6: మిర్చి క్వింటాళ్ళకు రూ.25వేలు మద్దతు ధర నిర్ణయం చేసి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా నాఫెడ్, మార్క్‌ఫెడ్ ద్వారా కొనుగోలు చేయాలని తెలంగాణ రైతు సంఘం జిల్లా కార్యదర్శి బొంతు రాంబాబు డిమాండ్ చేశారు. గురువారం వైరా బోడేపూడి వెంకటేశ్వరరావు భవన్‌లో వైరా పట్టణ కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. రాష్ట్రంలో మిర్చి రైతులు తీ వ్రంగా నష్టపోతున్నారని, మద్దతు ధర క్వింటాళ్ళకు రూ. 25వేలు నిర్ణయం చేసి ప్రభుత్వమే కొనుగోలు చేయాలన్నారు. తెలంగాణ ఫిబ్రవరి 10న చలో హైదరాబాద్ ఇంది రా పార్క్ వద్ద ప్రజా సంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో జరిగే మహాధర్నా విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. సమావేశంలో చింతనిప్పు చలపతిరావు, బాణాల శ్రీనివాసరావు, బొంతు సమత, పారుపల్లి శ్రీనాథ్, సంక్రాంతి పురుషోత్తం, ఎస్‌డి.పాషా, హరి వెంకటేశ్వరరావు, వడ్లమూడి మధు, యనమద్ది రామకృష్ణ, పాసంగులపాటి చలపతిరావు, రాచబంటి బద్రీన్న, శీలం నారాయణరెడ్డి పాల్గొన్నారు.

మిర్చి క్వింటాకు రూ.25వేలు ఇవ్వాలి

తిరుమలాయపాలెం, ఫిబ్రవరి 6: మిర్చి క్వింటాకు ప్రభుత్వం రూ.25వేలు మద్దతు ధర ఇవ్వాలని సీపీఐ (ఎంఎల్ మాస్‌లైన్) ప్రజాపంథా నాయకులు బందెల వెంకయ్య డిమాండ్ చేశారు. గురువారం మండలంలోని తెట్టెలపాడులో పార్టీ ప్రతినిధిబృందం మిర్చి కల్లాలను సందర్శించింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మార్కెట్లో మిర్చి ధర రోజురోజుకి తగ్గిపోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఆరుకాలం కష్టంచి పనిచేసిన మిర్చి రైతు పరిస్థితి ఆగమ్యగోచరంగా మారిందన్నారు. మిర్చి, పత్తి పంటలకు మద్దతు ధరలు వచ్చే విధంగా ప్రభుత్వాలు చర్యలు తీసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో నాయకులు కమ్మకొమటి నాగేశ్వరావు, తిమ్మిడి హనుమంతరావు, మండల కార్యదర్శి సోమనపల్లి వెంకటేశ్వర్లు, తుపాకుల నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

విలీన గ్రామాల పేదలకు పన్నుల భారం తగ్గించాలి

మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

వైరాటౌన్, ఫిబ్రవరి 6: వైరా మున్సిపాలిటీలో కలిసిన ఐదు గ్రామాలు లాలాపురం, పల్లిపాడు, దుద్దెపూడి, సోమవరం, గండగలపాడులో పన్నుల భారం తగ్గించాలని సీపీఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యుడు సుంకర సుధాకర్ అన్నారు. గురువారం ఆ పార్టీ వైరా పట్టణ కమిటీ ఆధ్వర్యంలో మున్సిపాలిటీలో ఇంటి పన్నుల భారం తగ్గించాలని, స్థానిక సమస్యలు పరిష్కరించాలని నిరసన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సుంకర సుధాకర్ మాట్లాడుతూ.. ప్రజా ప్రయోజనాల గురించి ఆలోచించకుండా రాజకీయాల కోసం పాలకులు చూస్తున్నారని విమర్శించారు. అనంతరం మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. చింతనిప్పు చలపతిరావు, మచ్చా మణి, పారుపల్లి కృష్ణారావు, మల్లెంపాటి రామారావు, కొంగర సుధాకర్, షేక్ నాగుల్‌పాషా, గుమ్మా నర్సింహారావు, కామినేని రవి, సంక్రాంతి పురుషోత్తం, కురుగుంట్ల శ్రీనివాసరావు, అమరనేని కృష్ణ, రుద్రాక్షల నరసింహాచారి, పాపగంటి రాంబాబు, పాసంగులపాటి చలపతిరావు, మచ్చా కృష్ణమూర్తి పాల్గొన్నారు.

బీఎల్‌వోలపై చర్యలు తీసుకోవాలి

తహసీల్దార్ రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేస్తున్న సీపీఎం నాయకులు

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 6: మండలంలోని కాచిరాజుగూడెంలో బూత్ లెవల్ ఆఫీసర్లు అక్రమ ఓట్లు నమోదు చేస్తూ ఒక పార్టీకి కొమ్ముకాస్తున్నారని, గ్రామంతో సంబంధం లేని వారికి ఓటు హక్కు కల్పిస్తున్నారని సీపీఎం మండల నాయకుడు పొన్నం వెంకటరమణ విమర్శించారు. బీఎల్‌వోల ఆగడాలను అరికట్టాలని కోరుతూ అఖిలపక్షం నాయకులతో కలిసి గురువారం గ్రామ పంచాయతీ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. అనంతరం తహసీల్దార్ కార్యాలయంలో తహసీల్దార్ పీ రాంప్రసాద్‌కు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వెంకటరమణ మాట్లాడుతూ కాచిరాజుగూడెంలో బీల్‌వోలుగా పనిచేస్తున్న అంగన్‌వాడీ టీచర్లు కొందికి స్థానికంగా లేని వారికి ఓటు హక్కు కల్పిస్తున్నారన్నారు. అక్కమాలకు పాల్పడిన బీఎల్‌వోలను గుర్తించి శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పొన్నం మురళి, సీపీఐ ఎంఎల్ న్యూ డెమోక్రసీ నాయకుడు యం ఉప్పలయ్య, అప్పారావు, బీఆర్ఎస్ నాయకులు దావిడి లింగేశ్వరరావు, కృష్ణయ్య తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌లో సామాన్యులకు, కార్మికులకు అన్యాయం

మాట్లాడుతున్న సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు

బోనకల్లు, ఫిబ్రవరి 5: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ వల్ల సామాన్యులు, కార్మికులకు తీవ్ర అన్యాయం జరిగిందని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు విమర్శించారు. గురువారం సీపీఎం కార్యాలయంలో కేతినేని నాగేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడారు. బడ్జెట్ పెట్టుబడిదారులు, కార్పొరేట్‌దారులకు ఉపయోగమే తప్ప దేశ ప్రజలకు ఏ రకంగా ఉపయోగం కాదన్నారు. ఢిల్లీ, బీహార్ ఎన్నికలు దృష్టిలో పెట్టుకొని ఈ బడ్జెట్‌ను ప్రవేశపెట్టినట్లు ఉందన్నారు. తెలంగాణకు తీవ్ర అన్యాయం చేసిందని విమర్శించారు. పెట్రోల్, డీజిల్ కూడా జీఎస్టీ పరిధిలోకి తీసుకురావాలని ఆయన డిమాండ్ చేశారు. సమావేశంలో సీపీఎం మధిర డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు, మండల కార్యదర్శి కిలారు సురేశ్, నాయకులు దొండపాటి నాగేశ్వరరావు, చింతలచెరువు కోటేశ్వరరావు, బంధం శ్రీనివాసరావు, మర్రి తిరుపతిరావు, జొన్నలగడ్డ సునీత, పసుపులేటి నరేశ్, కొరివి వీరభద్రం, పిల్లలమర్రి వెంకటఅప్పారావు తదితరులు పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

ఖమ్మం రూరల్, ఫిబ్రవరి 6: మండలంలోని పలు గ్రామాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని విద్యుత్‌శాఖ ఏఈ ప్రభాకర్‌రావు గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. వరంగల్ క్రాస్‌రోడ్డు సబ్‌స్టేషన్ ఫీడర్‌లో మెయింటనెన్స్ ఉన్నందున శుక్రవారం ఉదయం 8:00గంటల నుంచి మధ్యాహ్నం 12:00 గంటల వరకు గుర్రాలపాడు, ఇండస్ట్రియల్ ఏరియాల్లో విద్యుత్ సరఫరా నిలిపివేస్తామన్నారు.

సత్తుపల్లి తహసీల్దార్‌గా శివ కుమార్

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 6: సత్తుపల్లి తహసీల్దార్‌గా శివకుమార్ గురువారం బాధ్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న తహసీల్దార్ యోగేశ్వరరావు వ్యక్తిగత కారణాలతో నెల రోజులు సెలవు పెట్టారు. ఆయన స్థానంలో శివకుమార్‌ను ఉన్నతాధికారులు సత్తుపల్లికి బదిలీ చేశారు. గతంలో శివకుమార్ నయాబ్ తహసీల్దార్‌గా సత్తుపల్లిలో పనిచేశారు.

వాహనదారులు అన్ని పత్రాలు కలిగి ఉండాలి

వైరాటౌన్, ఫిబ్రవరి 6: వాహనదారులు అన్ని ధ్రువపత్రాలు కలిగి ఉండాలని ట్రైనీ ఎస్సై పవన్ అన్నారు. గురువారం పోలీస్ సిబ్బందితో కలిసి వైరాలో వాహన తనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా ట్రైనీ ఎస్సై మాట్లాడుతూ.. ప్రతి వాహనదారుడు వాహనాలకు సంబంధించిన ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలన్నారు. వాహన తనిఖీల్లో కానిస్టేబుల్స్ పాషా, వివేక్ తదితరులు పాల్గొన్నారు.

నులిపురుగుల నిర్మూలనపై సమావేశం

మధిర, ఫిబ్రవరి 5: జాతీయ నులిపురుగుల నిర్మూలన కార్యక్రమంపై ఎంపీడీవో కార్యాలయంలో మండలంలోని మాటూరుపేట పీహెచ్‌సీ, దెందుకూరు పీహెచ్‌సీ పీపీ యూనిట్ మధిర వైద్యాధికారుల సమక్షంలో మండల టాస్క్ ఫోర్సు కమిటీ సమావేశం ఎంపీడీవో వెంకటేశ్వర్లు అధ్యక్షతన గురువారం జరిగింది. వైద్యాధికారి పృథ్వినాయక్, వీరబాబు, నిరోష మాట్లాడుతూ 1 నుంచి 19 సంవత్సరాల ఆడ, మగ పిల్లల్లో ఉండే రక్తహీనత, బుద్ధిమాంద్యం కలగజేస్తాయన్నారు. కార్యక్రమంలో ఎంపీవో ప్రభాకర్‌రావు, ఐసీడీఎస్ సీడీపీవో బాలత్రిపురసుందరి, పీహెచ్‌వో వెంకటేశ్వర్లు, హెచ్‌ఈవో శరత్ బాబు, హెచ్ఎస్ కొండయ్య, వైద్యసిబ్బంది పాల్గొన్నారు.

హిందూ శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలి

మధిర, ఫిబ్రవరి 5: మధిరలోని హిందూ శ్మశానవాటిక స్థలాన్ని ఆక్రమించి వారిపై చర్యలు తీసుకోవాలని హిందూ శ్మశానవాటిక పరిరక్షణ కమిటీ సభ్యులు తహసీల్దార్ కార్యాలయంలో రెవెన్యూ అధికారులకు గురువారం వినతిపత్రాన్ని అందించారు. ఇటీవల నకిలీ పాస్ పుస్తకంతో పాటు ఆర్డీవో నుంచి నాల కన్వర్షేషన్ అయినప్పటికీ నకిలీ డాక్యుమెంట్స్ సృష్టించిన వారిపై చట్టపరంగా తగు చర్యలు తీసుకుని, రిజిస్ట్రేషన్ రద్దు చేయాలని కోరారు. కార్యక్రమంలో హిందూ శ్మశాన వాటిక పరిరక్షణ కమిటీ సభ్యులు పుతుంబాక కృష్ణప్రసాద్, మాధవరపు నాగేశ్వరరావు, ములకపల్లి మోహన్‌రావు, వనమా సూరి, కుంచెం కృష్ణారావు, పిచ్చియ్య పాల్గొన్నారు.

గర్భిణులకు వైద్యపరీక్షలు

పెనుబల్లి, ఫిబ్రవరి 5: మండలంలోని లంకాసాగర్ పీహెచ్‌సీలో గురువారం గర్భిణులకు వైద్య పరీక్షలు నిర్వహించారు. వీఎం.బంజరకు చెందిన మిట్టపల్లి సత్యనారాయణ గర్భిణులకు అల్పాహారాన్ని అందజేశారు. మాజీసర్పంచ్ మందడపు అశోక్‌కుమార్, లంకాసాగర్ పీహెచ్‌సీ వైద్యురాలు డాక్టర్ సౌమ్య, డాక్టర్ ధరణి, సీహెచ్‌వో పూలమ్మ, ఎంపీహెచ్‌ఈవో శ్రీనివాస్, పీహెచ్ఎన్ సుగుణదేవీ, ఫార్మసిస్ట్ కృష్ణవేణి, ఎల్‌టీ కిరణ్, శ్రీనివాస్, ఎంపీహెచ్ఏ కరీం, ఎంపీహెచ్ వరలక్ష్మి, శాంతమ్మ, కుమారి, ఆశావర్కర్లు పాల్గొన్నారు.

నిత్యావసర సరుకులు అందజేత

మధిర, ఫిబ్రవరి 5: మున్సిపాలిటీ పరిధిలోని ఆర్కే ఫౌండేషన్, ఆదరణ ఫౌండేషన్ నిర్వాహకులకు పట్టణ ప్రముఖ వ్యాపారవేత్త, సామాజిక సేవకులు పుల్లఖండం చంద్రశేఖర్ గురువారం నిత్యావసర సరుకులను అందజేశారు. మాధవరపు నాగేశ్వరరావు, పుల్లఖండం సత్యనారాయణమూర్తి, కురివెళ్ల కృష్ణ, కొత్తమాసు వెంకటేశ్వరరావు, చలువాది చిన్నకృష్ణమూర్తి, మాటూరు మురళీకృష్ణ, వేములపల్లి విశ్వనాథం, కొల్ల నివాసరావు, యడ్లపల్లి శ్రీనివాసరావు పాల్గొన్నారు.

ఫర్నీచర్ వితరణ

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 6: స్థానిక బాలికల ఉన్నత పాఠశాలకు 'హైదరాబాద్ నోష్ ల్యాబ్ సంస్థ' ఆధ్వర్యంలో రూ.10 లక్షల ఫర్నీచర్‌ను అందజేసిందని హెచ్ఎం నాగేశ్వరరావు తెలిపారు. సంస్థకు ఉపాధ్యాయులు, విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడా స్ఫూర్తిని చాటాలి

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 6: విద్యార్థులు చదువుతో పాటు క్రీడా స్ఫూర్తిని చాటుకోవాలని జేవీఆర్ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ ఎన్.గోపి సూచించారు. స్థానిక కళాశాలలో నెహ్రూ యువ కేంద్రం సహకారంతో కేసీఆర్ నగర్ యూత్ నిర్వహించిన బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ గెలుపొందిన విద్యార్థులకు గురువారం బహుమతులు అందజేశారు. క్రీడలతో శారీరక దృఢత్వం, మానసిక ప్రశాంతత లభిస్తుందని తెలిపారు. కార్యక్రమంలో పీడీ డాక్టర్ సీహెచ్ పూర్ణ చందర్‌రావు, పీర్ సాహెబ్ తదితరులు పాల్గొన్నారు.

పురాతన ఖడ్గం లభ్యం

సత్తుపల్లి టౌన్, ఫిబ్రవరి 6: పొలం దున్నుతుండగా ఒక రైతుకు పురాతన కరవాలం (ఖడ్గం) లభ్యమైంది. మండలంలోని తుంబూరు గ్రామ సమీపంలో పురాతన వీరభద్రస్వామి ఆలయం ఉంది. ఆలయ సమీపంలో గురువారం రైతు చీకటి రామారావు పొలం దుక్కి దున్నుతుండగా కాకతీయుల కాలం నాటి ఖడ్గం బయటపడింది. ఖడ్గం పూర్తికా శిథిలమై ఉండడంతో ఆలయంలో భద్రపరిచారు. 15 ఏళ్ల క్రితం కూడా ఇదే ప్రాంతంలో వీరభద్ర స్వామి వారి పంచలోహ విగ్రహం లభించిందని గ్రామస్తులు చెపుతున్నారు. ఖడ్గం చూసేందుకు గ్రామస్తులు భారీగా సంఘటనా స్థలానికి చేరుకున్నారు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్ Classifieds

CHANGE OF NAME

★I, MANDAPATI CHANDRASEKHRA REDDY (Old Name), S/o. Mandapati Raghupathi Reddy, R/o. 1/169, Beerapalli (Vill & Post), Vemsoor (Mandal), Khammam Dist-507 164, T.S. Hence, I have Changed My Name to MANDAPATI CHANDRASHAKER REDDY (New Name), hereafter My Name is Known as MANDAPATI CHANDRASHAKER REDDY (New Name).
NT-330463

CHANGE OF NAME

★I, NAHEED CHANGED MY NAME AS NAHEED BEGUM W/O. MOHAMMED JAVEED IQBAL R/O. H.NO: 5-14-17, COOLI LINE, KOTHAGUDEM -507101, BHADRADRI KOTHAGUDEM DIST., TG
KMM

గమనిక
క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

అతి తక్కువ ఖర్చు అత్యధిక ప్రచారం

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
నమస్తే తెలంగాణ దినపత్రికలో చందా కొరకై మరియు పత్రికా పంపిణీలో ఏమైన సమస్యలు ఉంటే సంప్రదించగలరు
సెల్ : 9182777073
నమస్తే తెలంగాణ దినపత్రికలో అన్ని రకాల ప్రకటనలు (అడ్వర్టైజ్‌మెంట్స్) కొరకు సంప్రదించగలరు
సెల్ : 9182777616

ట్రాక్టర్ పల్టీకొట్టి డ్రైవర్ మృతి

కొణిజర్ల, ఫిబ్రవరి 5: మండల పరిధిలోని పెద్దగోపతి గ్రామ సమీపంలోని ఎన్ఎస్పీ కాలువలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ అదుపు తప్పి పల్టీ కొట్టడంతో డ్రైవర్ మృతిచెందిన ఘటన గురువారం చోటు చేసుకుంది. పెద్దగోపతి గ్రామానికి చెందిన ట్రాక్టర్ డ్రైవర్ తడికమల్ల రవి పొలం పనుల నిమిత్తం ట్రాక్టర్‌పై వెళ్తుండగా ఎన్ఎస్పీ కెనాల్ సమీపంలో గుంతను తప్పించబోయి ప్రమాదవశాత్తు అదుపుతప్పి ట్రాక్టర్ పల్టీ కొట్టడంతో ట్రాక్టర్ సాగర్‌కాలువలో పడిపోయింది. ట్రాక్టర్ డ్రైవింగ్ చేస్తున్న రవి ఎన్ఎస్పీ కాలువలో పడి మృతిచెందాడు. ట్రాక్టర్‌లో ఉన్న మరో ముగ్గురు వ్యక్తులకు గాయాలయ్యాయి. స్థానికులు గమనించి పోలీసులకు ఫిర్యాదు చేయడంతో ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని వెలికితీశారు. ఈ మేరకు కొణిజర్ల ఎస్సై సూరజ్ కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. నాయకులు వాసిరెడ్డి రామనాథం, తాతా సుధాకర్, అనుమోలు నాగేశ్వరరావు, పలువురు మృతదేహాన్ని సందర్శించి నివాళి అర్పించారు.

వివాహిత ఆత్మహత్య

ఎర్రుపాలెం, ఫిబ్రవరి 5: మండలంలోని తక్కెళ్లపాడు గ్రామానికి చెందిన వివాహిత ఐలూరి శ్రీలత (33) ఉరి వేసుకొని ఆత్మహత్య చేసుకున్న ఘటన చోటు చేసుకుంది. ఎస్సై వెంకటేశ్ తెలిపిన వివరాల ప్రకారం.. శ్రీలత కొన్ని రోజుల నుంచి